క్లుప్తంగా

మార్గశిర మాసోత్సవం ప్రారంభం


కనకమహాలక్ష్మి

విజయనగరం టౌన్: నగరంలోని సిటీ బస్టాండ్ వద్ద నున్న అభయాంజనేయస్వామి దేవాలయంలో కొలువైన కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకుడు వీకే గాయత్రీశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి వేకువజామునుంచి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జనవరి 13న ఆలయ ఆవరణలో భారీ అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించి, తరించాలని కోరారు.

శివ దీక్షాపరుల తిరువీధి


ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద నుంచి ర్యాలీగా వస్తున్న భక్తులు

విజయనగరం టౌన్: శివదీక్ష చేపట్టిన భక్తులందరూ బుధవారం ఇరుముడులు పట్టుకుని పురవీధుల్లో తిరువీధి నిర్వహించారు. స్థానిక మూడులాంతర్లు శివాలయం వీధిలో ఉన్న ఉమారామలింగేశ్వరస్వామి ఆలయానికి ఇరుముడి కట్టిన భక్తులు భారీఎత్తున తరలివచ్చారు. అక్కడ నుంచి పలు ప్రాంతాలమీదుగా తిరువీధి చేపట్టారు. కార్యక్రమంలోఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ


సత్యనారాయణ, సీసీఎస్ సీఐ

విజయనగరం క్రైమ్: విజయనగరం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా ఆత్మకూరి సత్యనారాయణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ సీఐగా పనిచేసిన ఎం.బుచ్చిరాజుకు అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం అర్బన్ పోలీసు స్టేషన్‌కు బదిలీ జరిగింది. సత్యనారాయణ జి.మాడుగుల సీఐగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత సత్యనారాయణ మాట్లాడుతూ, నేరాల నియంత్రణపై దృష్టి సారిస్తానన్నారు.

'సాధన' సభ్యుల రక్తదానం


రక్తందానం చేస్తున్న బి.ఆదిత్య

నెల్లిమర్ల: జరజాపుపేటకు చెందిన సాధన యువజన సంఘ సభ్యులు అరుదైన ఎ. నెగిటివ్ రక్తదానం చేశారు. విశాఖపట్టణం కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎస్. అజిత్‌బాబు అనే పేషంట్‌కు రెండు యూనిట్ల ఎ.నెగిటివ్ రక్తం అవసరం కావడంతో రోగి బంధువులు సాధన అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన సూచన మేరకు బి. ఆదిత్య, కె.లక్కీ రక్తదానం చేశారు.

అవగాహన తప్పనిసరి


అగ్నిమాపక పరికరాలను చూపిస్తూ వాటి పనితీరును విద్యార్థులకు వివరిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారులు

విజయనగరం క్రైమ్: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి.సోమేశ్వరరావు సూచించారు. బుధవారం స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో బచపన్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు చూపిస్తూ వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు నిరసన

విజయనగరం ఫూల్‌బాగ్: తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ తెలిపారు. బుధవారం స్థానిక అమర్‌భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా జిల్లాలో వందలాది మంది రైతులు నష్టపోయారన్నారు. తుఫాన్ కరువు నష్టాన్ని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్రం తక్షణ సాయంగా రూ.1,000 కోట్లు, పూర్తి సాయంగా రూ.10 వేల కోట్లు ప్రకటించాలన్నారు. రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైన 470 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ఆహార పంటలకు రూ.30 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు, ఉద్యాన పంటలకు రూ.75వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. రంగరాజు, బాయి రమణమ్మ, నాగభూషణం, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సామాజిక, ఆర్థిక అభివృద్ధి


పూసపాటిరేగ: సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

• ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక అభివృద్ధి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చల్లవానితోట సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించడంతో పాటు పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం చేసిన మేలును వివరించాలని సూచించారు. ముఖ్యమంత్రి జగనన్న విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేస్తూ విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఆధునిక, మెరుగైన వైద్యాన్ని పేదలందరికీ అందించడానికి మరంత కృషి చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి పారదర్శక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ అల్లాడ సత్యనారాయణమూర్తి, సర్పంచ్ పతివాడ వరలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు పతివాడ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దనరావు, ఎంపీడీఓ రాధిక, ఏఓ కె. నీలిమ, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, ఆర్ఐ మాధురి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం

నెల్లిమర్ల రూరల్: వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం సాధ్యమని ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని వల్లూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక సచివాలయం వద్ద సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన వారందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ప్రజలకు మంచి జరిగే పనులు చేయలేదని చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వంపై బురద జల్లేందుకు టీడీపీ, జనసేన ఏకమయ్యాయని, ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, నాయకులు పంచాది శ్రీరాములనాయుడు, కంది శ్రీనివాసరావు, రెడ్డి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.


నెల్లిమర్ల రూరల్ : వల్లూరులో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు సన్యాసినాయుడు, తదితరులు

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం


గెడ్డవానిఏతపేటలో లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

• ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చల్లవానితోట సచివాలయం పరిధి లక్ష్మీదేవితోట, గెడ్డవాని ఏతపేట, మలకాం, బూర్లెవాని కళ్లాలులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఒక్కో కుటుంబానికి పథకాల వల్ల కలిగిన లబ్ధిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. కొంత మంది ప్రజలు గెడ్డవాని ఏతపేటలో రహదారులు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ, పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా పాలన సాగిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్, సర్పంచ్ పతివాడ వరలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పతివాడ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్ధనరావు, కోట్ల రఘు, టి.సీతారాం, పి. అప్పడుదొర, ఎడ్ల రామకృష్ణ, శాంతాటి శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఎం.రాధిక, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాధురి, ఏపీఓ రత్నమాల, ఏపీఎం పెంటం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

• ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు


రెల్లివలసలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నెల్లిమర్ల శాసనసభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రెల్లివలసలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అత్యంత పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ సాగుతోందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని చెప్పారు. సాధారణ రకం క్వింటాకు 2183 రుపాయలు, గ్రేడ్ ఏ రకం క్వింటాకు 2203 రూపాయలుగా ప్రభుత్వం ధర నిర్ణయించిందని తెలిపారు. గోనెలు, హమాలీ చార్జీలు, కొనుగోలు కేంద్రం సిబ్బంది వేతనాలను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎ.డి నాగభూషణరావు, మండల వ్యవసాయ అధికారి కె.నీలిమ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్, ఎంపీడీఓ ఎం. రాధిక, ప్రజాప్రతినిధులు మహంతి జనార్ధనరావు, కోట్ల రఘు, టి. సీతారాం, మహంతి లక్ష్మణరావు, ఎడ్ల రామకృష్ణ, మహంతి శంకరరావు, ఇజ్జరోతు ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న ప్రజారోగ్యాధికారి కొండపల్లి సాంబమూర్తి

• కార్పొరేషన్ ప్రజారోగ్యాధికారి కొండపల్లి సాంబమూర్తి

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దోమల నియంత్రణకు యాంటీ లార్వా ఆపరేషన్లు ముమ్మరం చేయాలని సంబంధిత సిబ్బందికి ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి ఆదేశించారు. ఈ మేరకు సచివాలయాల వారీగా కార్యదర్శులతో బుధవారం సమావేశాలు నిర్వహించారు. రెండో నంబర్ సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దోమల నియంత్రణకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. సచివాలయాల పరిధిలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే మురుగునీరు తొలగించాలని సూచించారు. చెరువులు, కుంటలలో యాంటీ లార్వా ఆపరేషన్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. అదేవిధంగా యూజర్ చార్జీలను వసూలు చేసేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో పారిశుధ్య పర్యవేక్షకుడు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు

• ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు

భోగాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతంగా చేపట్టాలని ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు, ఎంఈఓ రమణమూర్తి సచివాలయ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా పోటీల నిర్వహణపై మండలంలోని స్పోర్ట్స్ వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని సచివాలయ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ఈనెల 15 నుంచి వచ్చేనెల 2 వరకు ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 2,970 మంది క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందని, వారిలో 2,483 మంది పురుషులు, 487 మంది మహిళా క్రీడాకారులున్నారన్నారు. క్రీడా పోటీలకు అంపైర్లుగా ఇప్పటికే ప్రతి సచివాలయ నుంచి ఇద్దరు స్పోర్ట్స్ వలంటీర్లను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ ఎస్. శ్రీనివాసరావు, పీడీ నాగన్న పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలిపాడ్యమి పూజలు


పినతాడివాడ పరిధిలో చెరువులో దీపాలు విడిచి పెట్టి పూజలు చేస్తున్న మహిళలు, చిన్నారులు

డెంకాడ: మండల వ్యాప్తంగా మహిళలు పోలిపాడ్యమి పూజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అందుబాటులో ఉన్న నదులు, చెరువుల వద్దకు వెళ్లి అరటిదవ్వపై దీపాలు వెలిగించి నీటిలో విడిచిపెట్టారు. ఆలయాల్లో కూడా భక్తుల రద్దీ కనిపించింది.

ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోండి...


తహసీల్దార్ బంగార్రాజుతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కిలారి వెంకటరమణ, తదితరులు

భోగాపురం: మండలంలోని రాజాపులోవ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని రేకుల షెడ్డు వేయడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని, వెంటనే ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ నాయకుడు కిలారి వెంకటరమణ, పలువురు గ్రామస్తులు తహసీల్దార్ చింతా బంగార్రాజును బుధవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలోని రహదారి ఆవల ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రహదారిని ఆక్రమించడంతో రాకపోకలకు వీల్లేకుండా పోయిందని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి తహసీల్దార్ స్పందిస్తూ, రహదారికి చెందిన భూమి పూర్వం నుంచి రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదై ఉందని.. దీనిపై పూర్తి విచారణ చేపట్టి రైతులు, గ్రామస్తులకు న్యాయం చేస్తామన్నారు.

ఈ నెల 15 నుంచి క్రీడాపోటీలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటరావు

విజయనగరం రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ గంటా వెంకటరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్రీడలపై సంబంధిత అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, తదితర క్రీడాంశాల్లో ఈ నెల 15 నుంచి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కిట్లను ఆయా సచివాలయాలకు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ పీబీవీ రామచంద్రరాజు, ఈఓపీఆర్డీ డి.తిరుపతినాయుడు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చెల్లూరులో 'గడప గడపకు..'


లబ్ధిదారులకు బుక్‌లెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు, తదితరులు

విజయనగరం రూరల్: మండలంలోని చెల్లూరులో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం రెండో రోజు బుధవారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, ప్రజాప్రతినిధులు, మండల శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా చేసిన అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అవినీతి, లంచగొండితనం లేని పారదర్శక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో గొల్లలపేట ఎంపీటీసీ సభ్యుడు రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బోద అప్పలకృష్ణ, బొంతు పైడినాయుడు, కోరాడ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సతివాడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఎలక్ట్రికల్ ఇంజినీర్ పి. హరి ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో సతివాడ కళ్లాలు, మధుపాడ, పినతరిమి, పెదతరిమి, బొడ్డపేట, బొప్పడాం, బుచ్చన్నపేట, వల్లూరు గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మున్సిపల్ ఉద్యోగులపై దాడి దుర్మార్గం


నిరసన తెలియజేస్తున్న మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు

నెల్లిమర్ల: మున్సిపల్ ఉద్యోగులపై దాడిచేయడం దుర్మార్గమని ఏపీ మున్సిపల్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం విశాఖ రీజియన్ ఉపాధ్యక్షుడు వైఎస్‌సీ పాపయ్యరాజు అన్నారు. పిడుగురాళ్ల పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులపై కొందరు నాయకులు బుధవారం దాడి చేయడాన్ని ఖండిస్తూ స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాపయ్యరాజు మాట్లాడుతూ, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సచివాలయం కార్యదర్శులు రమణ, ప్రదీప్, లీలాప్రసాద్, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు

• ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నారని, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ద్వారపూడి ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. భోజన నాణ్యతపై విద్యార్థులను ప్రశ్నించగా వారు బాగుందని సమాధానం ఇచ్చారు. అలాగే నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఒకటో తరగతి నుంచి ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టారని, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలతో విద్యార్థులకు మేలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన అవసరం

విజయనగరం ఫోర్ట్: హెచ్‌ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రోగ్రాం మేనేజర్ పి. బాలాజీ సూచించారు. పట్టణంలోని సబ్‌జైల్‌లో హెచ్‌ఐవీ, సుఖవ్యాధులపై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, హెచ్‌ఐవీ వచ్చిన తర్వాత బాధపడేకంటే రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో దేవి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible] 2020, తేది. 29.09.2020 [illegible] 104/1. [illegible] 259/1985, 261/1985, 262/1985, 2642/2005 [illegible] NOC [illegible]

యస్. నానాజీ, M.Sc., LLB: అడ్వకేట్
డో.నెం.45-2-63/1/1, ఎమ్.వీ.పి.కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-16.
విశాఖపట్నం
తేది : 13.12.2023 ఫోన్ : 80740 46019

ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి


అన్నసమారాధన ప్రారంభిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్‌బాబు

నెల్లిమర్ల రూరల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ యువనేత పెనుమత్స సంతోష్ బాబు అన్నారు. మండలంలోని మొయిద విజయరామపురం శివాలయం వద్ద కార్తీకమాసం పోలిపాడ్యమి సందర్భంగా బుధవారం నిర్వహించిన భారీ అన్నసమారాధనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్‌బాబు మాట్లాడుతూ, సనాతన హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కార్యక్రమం సర్పంచ్ అట్టాడ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి..

• సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్


డీటీ శైలజకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

నెల్లిమర్ల: తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బి. అశోక్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డీటీ శైలజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎన్.నాగభూషణం, తాలాడ సన్నిబాబు, మొయిద పాపారావు, బాలి గౌరీనాయుడు, ఎస్.సునీల్, కిరణ్ పాల్గొన్నారు.